గాఢ్ణముక్కైనా రాస్తుంకండి " అని చెప్పి బండెక్కింది. అక్కమ్మగారి బండి కనబడేవరకూ చూచి కళ్ళల్లో కొంచెంనీటితోటి నావైపుతిరిగి చిరునవ్వునవ్వి " ఇంతమర్యాద చేసినవారు ఆ చేత్తోటి ఒకగజం పట్టువికలబడ్డ తెస్తేం? " అంది

# దెయ్యాలు.

పి. అప్పల నరసింహాం, బి. యె., బి. యిడి.

అబ్బో! ఆరేండ్ల క్రిందటి మాట. యే బి. యే చదివేరోజులు. అప్పటికింకా 'చాప్లిన్ గ్రామఫోనిస్టు కాలేదు. మా 'దొడ్డన్న' అస్సు పాట పాడుతూ ఉండేవాడు 'ప్లేటిస్తా సంటూ' అప్పుడే సర్వీస్ కమీషన్ పరీక్షవొచ్చి నట్లు జ్ఞాపకం. మొన్న మాకిష్టిగాడు రాజమండ్రీ నుంచి వచ్చేడు. ఏవో ఆకబుర్లూ ఈకబుర్లూ చెప్తుతూ ఉంటే దెయ్యాలమాట వొచ్చింది. వాడు మొదణ్ణించీ దెయ్యాలేవిటి డామిట్ నువ్వు సైంటిస్టువికూడా ఎలానమ్మేవాన్నాడు. నేను నా కాలేజీలో చదివేరోజుల్లో ఓ Experience జ్ఞాపకంవొచ్చింది. అది లాచెప్పి కిష్టిగాడితోను నే మొదణ్ణించీ Atheist నే. ఏవేనా ఉన్నాయంటే కంటికిగాని లేకపోతే Microscopl కిగాని కనపడాలె. లేకపోతే అవిలేనట్టే "అయితే God లేడంటావా' అన్నాడు మాకిష్టిగాడు.

God తో మనకవసరం లేదన్నా నేను. క్షమించాలి దెయ్యాల్ని వొదిలేసి నందుకు.

మరిమాక్లాసులోనే మామామునవొహాడు చదూతుండేవాడు. వాళ్ల Lodge మా Lodge ఒకే వీధిలోవుంది ఒకరోజున పొద్దున్నే మానింటికెళ్ళాం మొగంకడుక్కుని అల్లం పెసరట్టిచ్చేను Code language లో ఇవాళ వొదిన శకునం అన్నా అందుకే అల్లంపెసరట్టు లాభం అన్నాడు ఇద్దరం కాఫీతాగేం.

మావాడు లక్ష్మీనార్కు తూటా వెలిగించి గుళ్ళున పొగవొదుల్తూ ఒరేమామా నిన్న చిత్రాలు జరిగేయి చెబుతా వినన్నాడు. నీకు దెయ్యాల్లో Faith వుందా అన్నాడు.

Absolutely no faith అనిగట్టిగా బల్లగుద్ది చెప్పా.

నీకుదెయ్యాన్ని చూపిస్తా అన్నాడు మామ.

లోపలినుంచి చిరిగిపోయినపుస్తకాలు, మట్టలూ, పొత్తిపంచలు తీసుకొచ్చి ఇది నిన్న రాత్రినుంచీ ఇప్పటికి జరిగిన Havoc అన్నాడు. డామిట్ ఇది ఎవరుచేసిన పనంటావు అన్నా.

దెయ్యాలురా ఫూల్ అన్నాడు.

నువ్వు దెయ్యంచింపుతుంటే చూసేవా అన్నా.

సరే నీకు చూపిస్తా అన్నాడు.

పెట్టిలో ఉన్న బట్టలమడతలు చింపుతుందా మీదెయ్యం అన్నా.

చింపలేదిప్పటికన్నాడు. ఎదురుండా మేడమీదొంచి ఒహాయన ఏమండీ మీదెయ్యం

విదేశీ బట్టలు చింపుతుందా స్వదేశీబట్టలు చింపుతుందా అన్నాడు.

బోజనానికి పోతా మధ్యాన్నంరా. అన్నాడు మామ.

నే యింటికిపోయా అన్నంతిని పడుకున్నా నిజంగాయిది దెయ్యంపనా. మామమీద గిట్టక యింట్లో వాళ్ళెవరైన యిలాటిపనిచేశేరా అని ఆలోచిస్తూన్నా ఒహామూ వవేకాకుండా యిట్లో అందరివి చింపుతోంది దెయ్యం నిష్పక్షపాతంగా. మధ్యాహ్నం నేను ఆచారీ కలిసి మాయింటి కెళ్ళాం తోవలోనే చెప్పా ఆచారితో ఏమిటో దెయ్యముండుందంటూను. ఒక బట్టలు, కాగితాలే చింపుతుందట. ఆవేళ మా ఆచారి ఓ Plan వేసేడు దెయ్యాన్ని Test చెయ్యడానికి మేడమీద మామగదిలో ఆచారి స్వదేశీశాలువా, నాలుగురోజుల క్రిందటే మామ కొన్న కొత్తబూన్నీసు (7 రు. ఖరీదు. అరువు. ఇంకా పాపం డబ్బేనా యివ్వలేదు) ఎదురుకుంటూ ఉన్నాయాన క్రొత్తచొక్కాయి వన్నీ ఉంచితలుపు భద్రంగా తాళంవేసి కాలేజీకిపోయేం నేనంటూ నేఉన్నా "ఒరే పెట్టె వెంగళాయిలు దెయ్యాలకి తాళాలాగుతాయిటర్రా అని" మామతో అన్నా నీ బూన్నీసు పైసలాఅని.

కాలేజీఅయింది తొరతొరగా Practical ముగించేం. మా ఆచారికింకా ఓ Titration, ఓ Weighingవుండిపోయింది. లేవోయ్, Let us see the working of the devil అని ఆతన్నికూడా కదిపా. ముగ్గురం మాయింటికెళ్ళాం తలుపు తాళం తీసేం ముందర మామబూన్నీసు తీసేడు. ఆచారికండువా ఎత్తేడు. నిలువునా సగానికి చీరిఉన్నాయి. మామస్తంభించిపోయేడు. ఆచారికి నోటమాటరాలా నాకునడట్టుకుంది. పారిపోదాం అంటే కాళ్ళురావు. పగలుకనుక ముగ్గురిలో కాస్తమాడాపుడి మనిషిని గనుక క్రిందకి పదండోయిఅన్నా దెయ్యంవొచ్చి ఏరాళ్ళతోనేనా కొడుతుందేమో అని. కిందికిదిగి నేచెప్పలేదురా మామా అన్నాడు. పరీక్షప్పోయిన నాడే నామామ కంతవిచారము కలగలా. అంత దళసరి బూన్నీసు మామూలు సన్నపాటిమనిషి ఒక్కడూచింపలేడు. ఇంట్లోఅంతా చిన్నపిల్లలు మూడు తాళంతీసి ఇవి చింపవలసిన అవసరం ఏమీ కనపడదు. మామ పై కెళ్ళి ఆశ్చర్యంతో తీసుకొచ్చేడు ఎదురుకుండా ఉన్న ఆయనపెట్టె చెక్కుచెదరలేదు. అది విదేశీది. పాపం ఆచారి కండువా స్వర్గంజగామి అంది. శుద్ధఖద్దరుది కూడాను.

ఆశ్చర్యంతో ఇంటికిపోయాం. మర్నాడు ఓ మంత్రగాణ్ణి తీసుకొచ్చేడు మాఆచారి ఆయన గొప్పభూతవైద్యుడట. అట్టహాసంతోవొచ్చేడు. నాలుగుమూల్లాచూసేడు యిల్లు. 14 యేండ్ల పిల్ల చచ్చి దెయ్యం అయిందన్నాడు. దానికి బ్రతికున్న రోజుల్లో ఏవీ కోరికలు తీరలేదట. అందుచేత అల్లరిచేస్తోందన్నాడు రేవ ఫీజు పుచ్చుకొని ఏదో పెద్దతంతు నడిపి ఓఅనుగు యినపమేకు దిగ్గొట్టేడు గోడకి. నెల్లాళ్ళదాక దెయ్యం గియ్యం కనపడలా ఒరోజున గోడకి అవుకొచ్చి మేకు కిందపడిపోయింది. మళ్ళీ మామూలు ధోరణే. మళ్ళీ ఎన్నోబట్టలు చిరగడం మొదలెట్టేయి. రాత్రి అందెలు గజ్జలు చప్పుడు చాలా భయంకరంగావుంది.

ఇంతలో మా పరీక్షలయేయి. ఎవరివూళ్ళకు వాళ్ళుపోయాం. మళ్ళీ ఆదెయ్యంగొడవ నాకు తెలియలా.

ఏరా కిష్టిగా. ఇది Povsitie proof అంటావా కాదంటావా. అన్నా.

బాబూ ఊరుకోరా. ఆదెయ్యం మనింటికి రాగలదు అన్నాడు కునుకుతూ సరే పడుకో అన్నా. జరిగిన విషయం నమ్మండి నమ్మకపోండి•

---

## మూడుపంక్తుల ఉత్తరాలికికూడా "ఐడెంటిఫికేషన్" వుండకపోతే ఏలాగు?

దినవహి శేషగిరి రావు.

నేను పందిరమంచంమీద పడుకొని సిగరెట్టు కాలుస్తు యున్నాను. నాప్రక్కనే నాకమలం నేను వ్రాసినకథ చూస్తూంది—ముఖభావములు మారును...కొంతకాలమునకు ఆ మొగముఖమున చిరునగవు తాండవించును......యింతలో బొమముడివైచి శ్రీవచూక్కులనాపై బరపును...అంతలో క్రీగంటితో నన్ను మోహాంబుధిని తేల్ప యత్నించును.

* * *

చదవడం పూర్తయింది. కమలనాకేసితిర్గి కోరచూపులతో "యేమిటీ పిచ్చిపిచ్చివ్రాతలు ఏడిసినట్టుగాయుంది" అని పక్కనవిసిరింది. నేను మూడిపోయాను. దాని అర్ధంనాకు బోధపడక రెండునిమిషాలు కొట్టుకున్నాను నాలోనేను... రీపార్టీకి సరియైన దెబ్బదొరకలేదు... నేనువిసుగు నటించుచు "కలం యిద్దు త్వరగా"అన్నాను. కమల" కలంయిస్తానుగాని మీరుయీవిషయాలే గాని యింకోవిషయాన్ని గురించి వ్రాయలేరా? యింట్లోగొడవలన్ని వీధిలోకి తెచ్చి మావంటి ఆడవాళ్ళను వీధిలోకి యీడ్చడంతప్ప"అంది కొంచం కోపంకలసిన చిరునవ్వుతో

* * *

యింతలో పోస్టునుండి ఒకఉత్తరంపట్టుకొని యిచ్చాడు మా Peon మంచంమీదే పడుకొని చదవడం ప్రారంభించెను... చివరకు నిర్ఘాంతపోయాను. మా ఆవిడ" ఆదేమిటండీ! అలా ఉన్నారు. కాకినాడలో మాతమ్ముడు నాన్న అమ్మ చెల్లెలు, అక్క కులాసాగా ఉన్నారాండి" అంది" నేను కొంచంకోపంతోనే యిలాచదివి ఊరుకున్నా. "మొన్నరాత్రి నాభార్య ప్రసవమయింది మగపిల్లవాడు పుట్టి మమ్ముల్లను దుఃఖసముద్రమునముంచి పోయినాడు ఇట్లు పినతండ్రి

"ఏమిటీ యీమూడుపంక్తుల ఉత్తరాలు కొంపతీసేస్తున్నాయి. ఎలాగ యీ నాబట్టలు, పరుపు, మంచం తడపాలా అని అను అనుకుంటూ ఆలోచిస్తూన్నా! నాభార్య" ఆయ్యో! పాపం! ఒక్కబిడ్డైన నాబ్రతకడం లేదండి వాళ్ళకు! అయినాగానీనే నొక్కమాట చెప్తానండి. ఎవరైనా పెట్టిపుట్టాలండి. డబ్బుంది యేలాభం" అంటూ యేదో పురాణం సాగిస్తుంది. నాకు వళ్ళుమండుకుస్తుంది "ఊరుకుండూ అన్నా "ఏమిటండీమీరు అయినదానికి కాని